RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in

శని వారం
28-10-2023
సంపుటి - 08,
సంచిక - 373
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh
CEO & Editor : G. PRUDHVIRAJ

# సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## కులం, మతం చూసి గుణం చూసి ఓటేయ్యండి
## మంత్రి కెటీఆర్



### నా కులం అభివృద్ధి, నా మతం సంక్షేమం

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 27 (సమ సమాజం):** కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే ఓట్లు దండుకోవడానికే కులమతాల పేరుతో కొందరు నాయకులు ముందుకు వస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కులం, మతం కాదు, గుణం చూసి ఓటెయ్యండి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. అభివృద్ధి నా కులం, సంక్షేమం నా మతం. నేను పని చేస్తాను అనుకుంటేనే నాకు ఓటెయ్యండి అని కోరారు. సిరిసిల్ల పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ యువ

4వ పేజీలో...

## కాంగ్రెస్ ఓ పాత ఫోన్..

- 7వ ఇండియన్ మొబైల్ కాంగ్రెస్‌ను ప్రారంభించిన మోదీ
- 2014లో పాత ఫోన్లను వదిలేశారు
- కాంగ్రెస్ పార్టీపై ప్రధాని ఘాటు వ్యాఖ్యలు
- జ్ఞానం జాతీయ సంపద
- జ్ఞానం ఎప్పుడూ వ్యక్తిగతమైనది కాదు
- అయోధ్యలో రామ మందిరం త్వరలో సిద్ధం
- ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి



**న్యూఢిల్లీ,అక్టోబర్ 27 (సమ సమాజం):** ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో 7వ ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ 100 5జీ ల్యాబ్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశంలోని వివిధ సంస్థలకు 100 5జీ ల్యాబ్స్‌ను ప్రదానం చేశారు. ఆసియాలోనే అతిపెద్ద టెక్నాలజీ ఫోరమ్ అయిన ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఢిల్లీలో మూడు రోజులపాటు అంటే అక్టోబర్ 27 నుంచి అక్టోబర్ 29 వరకు వరకు కొనసాగనుంది. ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ 2023ని.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యునికేషన్స్ , సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దేశంలో టెలికమ్యునికేషన్స్ అండ్ టెక్నాలజీని మరింత అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. భారతదేశంలో 5జీ సేవలు ప్రారంభించిన ఒక్క సంవత్సర కాలంలోనే.. దేశవ్యాప్తంగా 4 లక్షల 5జీ

4వ పేజీలో...

## ఎనిమిది మంది భారత నేవీ మాజీ అధికారులకు మరణశిక్ష



**దోహా, అక్టోబర్ 27 (సమ సమాజం):** గూఢచర్యం కేసులో భారత నావికాదళానికి చెందిన 8 మంది మాజీ అధికారులకు మరణదండన విధిస్తూ ఖతార్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రైవేట్ సంస్థ దోహ్రా గ్లోబల్ టెక్నాలజీస్, కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో పనిచేస్తున్న వీరిపై ఇజ్రాయెల్ కోసం గూఢచర్యా నికి పాల్పడ్డారన్న ఆరోపణలు నమోదయ్యాయి. ఖతార్ అధికారులు వీరిని గత ఏడాది ఆగస్టులో అరెస్ట్ చేశారు. ఈ కేసులో వారు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లు తిరస్కరణకు గురయ్యాయి. వీరికి మరణశిక్ష విధిస్తూ 'కోర్ట్ ఆఫ్ ఫస్ట్ ఇన్‌స్టాన్స్ ఆఫ్ ఖతార్' గురువారం తీర్పు వెలువరించింది. దీనిపై భారత ప్రభుత్వం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. న్యాయపరంగా దీనిని ఎదుర్కొంటామని, అన్ని మార్గాల్ని వినియోగిస్తామని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. 'కోర్టు తీర్పుతో షాక్‌కు గురయ్యాం. తీర్పు పూర్తి ప్రతి కోసం ఎదురుచూస్తున్నాం. నేవీ మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో మా లీగల్ టీం మాట్లాడింది. వారిని విడుదల చేయడానికి ఉన్న దారులను అన్వేషిస్తాం' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటన

4వ పేజీలో...

# పిలిచి మంత్రిని చేస్తే జిల్లాకు చేసిందేమిటి

## పాలేరు సభలో మాజీమంత్రి తుమ్మలను ఏకిపారేసిన కెసిఆర్




- ఒక్క సీటయినా గెలిపించలేకపోయి విమర్శలా
- ఓడినా స్నేహబంధంతో చేరదీస్తే పార్టీకి ద్రోహమా
- సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి నీటిని అందిస్తాం
- బిఆర్ఎస్ గెలిస్తేనే ఖమ్మం జిల్లా అభివృద్ధికి అవకాశం
- అరాచక రాజకీయనేతలను తిప్పి కొట్టాలని కెసిఆర్ పిలుపు
- అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలవాలి
- 24 గంటల కరెంట్, రైతుబంధు ఆగవు
- కాంగ్రెస్ నాయకులు అహంకారంగా మాట్లాడుతున్నారు
- సంక్షేమ పథకాలతో ముందుకు కదిలాం
- ఆరూరి రమేశ్ మెజార్టీ నా కంటే ఎక్కువ రావాలి
- వర్ధన్నపేట రింగ్ రోడ్డుకు పూలింగ్ లేదు.. బిలింగ్ లేదు
- వర్ధన్నపేట ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం అంటారు
- దళితబంధుకు జైభీమ్ అంటారు
- అవకాశాల కోసం పార్టీలు మారే వారిని నమ్మొద్దు
- గతపాలకులు రైతులకు రూపాయి ఇవ్వలేదు
- రైతుబంధుతో అన్నదాతలకు ఎదురు డబ్బులు ఇస్తున్నాం
- కర్షకుల బాధలు తెలిసే రైతుబంధు తెచ్చా
- సీతారామా ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం జిల్లాలో కరవు మాయం
- 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం
- 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమా అమలు
- రూ.400కే సిలిండర్ అందజేస్తాం
- పాలేరు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

**ఖమ్మం,అక్టోబర్ 27 (సమ సమాజం):** మాజీమంత్రి తుమ్మల నాగేశ్వర రావుపై తొలిసారి సిఎం కెసిఆర్ విమర్శలు గుప్పించారు.తుమ్మల ఓడిపోయి మూలకు కూర్చుంటే.. పిలిచి మంత్రిని చేశాను అని కేసీఆర్ తెలిపారు. మిత్రుడు తుమ్మల నాగేశ్వర్ రావుకు తాను అన్యాయం చేశానని ప్రచారం చేస్తున్న తీరుపై పాలేరు సభలో మాజీమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుపై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎమ్మెల్యే చేసి ఐదేండ్లు ఖమ్మం జిల్లా మీద ఏకఛత్రాధిపత్యం ఇస్తే, ఒక్క సీటు రాకుండా చేశారని తుమ్మలపై కేసీఆర్ నిప్పులు చెరిగారు. పాలేరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసి బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఆయన ఖమ్మంలో పువ్వాడ అజయ్‌పై ఓడిపోయాడు. ఓడిపోవడంతో ఇంట్లకు పోయి మూలన కూర్చున్నాడు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పాత స్నేహితం ఉందని, సీనియర్ నాయకులని చెప్పి ఆయనను తీసుకొచ్చి ఏ పదవి లేకున్నా మంత్రి పదవి ఇచ్చి, ఎమ్మెల్సీని చేశాను. ఆ తర్వాత పాలేరులో ఎమ్మెల్యే వెంకట్ రెడ్డి చనిపోయారు. ఆయన భార్యను పోటీలో పెట్టాలని అనుకున్నాం. కానీ ఈయన వచ్చి అన్న నా నియోజకవర్గం రిజర్వ్ అయింది. అవకాశం ఇస్తే పాలేరు సేవకు చేస్తా, కాపాడుకుంటాను అని చెప్తే ఉప ఎన్నికల్లో టికెట్ ఇచ్చి మేమంతా వచ్చి దండం పెడితే 42 వేల మెజార్టీతో గెలిపించారు. ఈ సత్యం మీకు తెలుసు. ఓట్లు వేసింది మీరే అని కేసీఆర్ తెలిపారు.నేను ఒక్కటే మాట



4వ పేజీలో...

## అధికారం శాశ్వతంకాదు..

- ప్రతిపక్షంలో కూర్చోవడానికి బీజేపీ సిద్ధం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒకటే
- ఇరు పార్టీలు లోపాయికారి ఒప్పందంతో ముందుకు
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



4వ పేజీలో...

## కెసిఆర్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే నాటకం

### కాంగ్రెస్ నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : హరీశ్‌రావు

**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 27 (సమ సమాజం):** కేసీఆర్ అంటే ఒక నమ్మకం.. కాంగ్రెస్ అంటే నాటకమని మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులపై పగపట్టిందని విమర్శించారు. రైతుబంధు ఇవ్వొద్దని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంటే మాటలు, మూటలు, ముఠాలు దుయ్యబట్టారు. రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో ఏర్పాటుచేసిన



4వ పేజీలో...

## గ్రీన్‌కార్డు అప్లికెంట్లకు ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ కార్డు




**వాషింగ్టన్, అక్టోబర్ 27 (సమ సమాజం):** అమెరికాలో శాశ్వత నివాసం కోసం గ్రీన్‌కార్డు పొందాలంటే దర ఖాస్తుదారులు చాలా ఏళ్లు ఎదురు చూడాల్సి వస్తోంది. ఇలాంటి వారికి ఊరట కలిగించేలా ఎంప్లా య్‌మెంట్ ఆథరైజేషన్ కార్డు(ఈఏడీ) అందజేయాలని వైట్‌హౌస్ కమిషనర్ గురువారం ప్రభుత్వాని కి అధికారికంగా సిఫార్సు చేశారు. అధ్యక్షుడు జో బైడెన్ ఆమోద ముద్ర వేస్తే ఈఏడీ మంజూరు ప్రక్రియ ప్రారంభం కానుంది. దీనివల్ల లక్షలాది మంది భారతీయులకు లబ్ధి చేకూరుతుంది.

## రూ.4 కోట్ల 55 లక్షల విలువైన బంగారం పట్టివేత



**సంగారెడ్డి,అక్టోబర్ 27 (సమ సమాజం):** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు, ఎన్నికల అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. భారీగా నగదు, బంగారం, బంగారు, వెండి నగలు పెద్దమొత్తంలో పట్టుబడుతున్నాయి. శుక్రవారం ఉదయం సంగారెడ్డి జిల్లాలోని ముంబై–హైదరాబాద్ 65వ నంబర్ జాతీయ రహదారిపై చెరాగ్‌పల్లి శివారులో ఏర్పాటుచేసిన మాడ్గి అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఓ కారులో తరలిస్తున్న 7

3వ పేజీలో...

## చాక్లెట్లలో ప్రమాదకరమైన లోహ పదార్థాలు



**న్యూ ఢిల్లీ,అక్టోబర్ 27 (సమ సమాజం):** పిల్లలు, పెద్దలు ఎంతో ఇష్టంగా తినే చాక్లెట్లలో ఆరోగ్యానికి హాని చేసే సీసం, క్యాడ్మియం అధికంగా ఉన్నట్లు కన్స్యూమర్ రిపోర్ట్స్ అనే సంస్థ వెల్లడించింది. అమెరికాలోని ఏడు క్యాటగిరీల్లో 48 చాక్లెట్ ఉత్పత్తులను పరీక్షించినట్లు సంస్థ తెలిపింది. 16 ఉత్ప త్తుల్లో ఈ లోహాలు ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు వెల్లడించింది. డార్క్ చాక్లెట్ బార్స్, మిల్క్ చాక్లెట్ బార్స్, కోకో పౌడర్, చాక్లెట్ చిప్స్, హాట్ కోకో మిక్స్, బ్రౌనీస్, చాక్లెట్ కేకలను పరీక్షించినట్లు తెలి పింది. చా÷–లకెట్ల ద్వారా ఈ లోహాలు ఎక్కువ కాలం శరీరంలోకి చేరడం వల్ల

2వ పేజీలో...

## మణిపూర్‌లో ఇంటర్నెట్‌పై నిషేధం పొడిగింపు




**ఇంఫాల్, అక్టోబర్ 27 (సమ సమాజం):** రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవల్ని పున రుద్ధరిస్తామన్న మణిపూర్ సీఎం ఎన్ బీరేన్‌సింగ్ చెప్పిన మాటలు అమల్లోకి రాలేదు. మొబైల్ ఇం టర్నెట్‌ను అక్టోబర్ 31వరకు పొడగిస్తూ బీరేన్‌సింగ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విద్వేష ప్రసం గాలు, రెచ్చగొట్టే ఫొటోలు, వీడియోలతో సంఘ విద్రోహ శక్తులు శాంతిభద్రతలను దెబ్బతీసే అవకా శముందన్న భయంతో బ్యాన్‌ను పొడగిస్తున్నాం' అని రాష్ట్ర హోం శాఖ కమిషనర్ తాజాగా నోటిఫి కేషన్ జారీచేశారు.

## చుక్కలు చూపిస్తున్న ఉల్లి ధరలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (సమ సమాజం):** ధరలు పెరుగుతున్నాయి అనే మాట వినగానే సామాన్యుల గుండెలు గుబేల్ మంటున్నాయి. మొన్నటి మొన్న టమాట ధరలు ప్రజలకు చుక్కలు చూపించిన విషయం తెలిసిందే. టమాట పేరు తీయాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. కిలో టమాట ధర ఏకంగా రూ. 200 వరకు చేరింది. దీంతో టమాట కొనడమే ఆపేశారు. అయితే ఆ తర్వాత ధరలు మళ్లీ

4వ పేజీలో...

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం నేడు మూసివేత

### చంద్రగ్రహణం కారణంగా 29వ తేదీ ఉదయం 5 గంటల వరకు దేవాలయం మూసివేత



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 27 (సమ సమాజం):** రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం నేడు శనివారం మూతపడనుంది. శనివారం అర్ధరాత్రి చంద్రగ్రహణం ఉండటంతో సాయంత్రం 4

4వ పేజీలో...

# ఈసారి హుజూర్‌నగర్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపు కష్టమే..!

## హుజూర్‌నగర్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన బిఆర్ఎస్



**హుజూర్‌నగర్, అక్టోబర్27(సమ సమాజం):** కాంగ్రెస్ కంచుకోటల్లో ఒకటి హుజూర్‌నగర్. గెలిపించిన ప్రజలను గాలికి వదిలేయడంలో ఆ పార్టీ ప్రదర్శించే వైఖరినే ఉత్తమ్ అమలు చేశారు. 2009, 2014, 2018 వరుసగా మూడు ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించిన ఆయన.. 2019లో ఎంపీగా గెలిచి హస్తిన బాటపట్టారు. ఆపై జరిగిన ఉప ఎన్నికలో హుజూర్‌నగర్‌లో గులాబీ జెండా రెపరెపలాడింది. ఎంపీగా గెలిచిన ఉత్తమ్ రాజీనామాతో 2019లో ఉపఎన్నిక జరిగింది. ఆ పోరులో ఉత్తమ్ సతీమణి పద్మావతిపై బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి 43వేల పైచిలుకు మెజారిటీతో విక్టరీ సాధించారు. గులాబీ పార్టీ గెలుపుతో హుజూర్‌నగర్ పురోగతి మొదలైంది. ఉమ్మడి రాష్ట్రంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలూ పారిశుధ్యం సమస్యతో సతమతమయ్యేవి. అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన ఉండేది. ఎన్నికల వేళ ప్రజలకు భారీగా హామీలిచ్చే ఉత్తమ్.. వాటిని అమలు చేయడంలో మాత్రం అంతే ఉత్సాహం కనబర్చేవారుకారని స్థానికుల మాట. పార్టీలో సీనియర్ నేతగా, మంత్రిగా పనిచేసిన అనుభవం నియోజకవర్గ పురోగతికి పనికిరాలేదని కాంగ్రెస్ మద్దతుదారులు సైతం విమర్శించేవారు. తన పలుకుబడితో ప్రజా సంక్షేమాన్ని పట్టాలెక్కిస్తే తమ ప్రాంతం రూపురేఖలు మారిపోయేవి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కేవలం ఏడువేల మెజారిటీతో గట్టెక్కడం, 2019 ఉప ఎన్నికలో పద్మావతి భారీ తేడాతో ఓడిపోవడమే ఉత్తమ్ పనితీరుకు నిదర్శనం. ఆయన చేపట్టిన అభివృద్ధి ఏపాటిదో దారులు లేని ఊళ్లే చెబుతాయి. నాలుగు సబ్‌స్టేషన్లు, రెండు పునరావాస కేంద్రాలు, డిగ్రీ కళాశాల మంజూరు ఇవ్వే విజయాలుగా కనిపిస్తాయి. ఓ దవాఖాన, షాదీఖాన తనను మూడుసార్లు గెలిపించిన ప్రజలకు ఇచ్చిన ఆత్మీయ కానుకలు. తెలంగాణ వచ్చిన నాటి నుంచి నిజమైన సంక్షేమ ఫలాలు హుజూర్‌నగర్ ప్రజలకు చేరువయ్యాయి. ఉప ఎన్నిక సందర్భంగా నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు పూర్తయి హుజూర్‌నగర్ నసీబు మారింది. గడప గడపనూ సంక్షేమ పథకాలు పలకరిస్తున్నాయి. హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి రూ.60 కోట్లు, నేరేడుచర్ల మున్సిపాలిటీకి రూ.50కోట్లు, ప్రతి గ్రామ పంచాయతీకి రూ.20 లక్షలు, ఒక్కో మండలానికి రూ.30 లక్షలు నిధులు అందివ్వడంతో ప్రతి గ్రామానికి, పట్టణానికి కొత్తరూపు వచ్చింది. మిర్యాలగూడ- కోదాడ ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా నేరేడుచర్ల, హుజూర్‌నగర్‌లో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటైంది. హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజన్ కావడంతో ఆర్డీవో కార్యాలయం వచ్చింది. ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుతో కార్మికులకు మెరుగైన వైద్యం చేరువైంది. నూతనంగా నిర్మించిన బంజారాభవన్ గిరిజన బిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. రూ.1,639 కోట్లతో లిఫ్టులు ఏర్పాటు చేయడంతో నియోజవర్గంలో సాగునీటి స్థిరీకరణ జరిగింది. రూ.27కోట్లతో చెక్‌డ్యాంలు నిర్మించడంతో భూగర్భ జలాల మట్టం పెరిగింది. రూ.58.82 కోట్లతో మిషన్ కాకతీయ కింద 126 చెరువులు పునరుద్ధరించారు. రూ.5.66 కోట్లతో నూతన వంతెనలు నిర్మించారు. మన ఊరు- మన బడి కింద ఎన్నో పాఠశాలలు కొత్త హంగులు సంతరించుకున్నాయి. అవసరార్థులకు రూ.10.77 కోట్లు సీఎం సహాయ నిధి అందింది. దళితబంధు, రైతుబంధు పథకాలు జనజీవనాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దాయి. గురుకులాలు, కొత్త పాఠశాలలతో విద్యా వ్యవస్థ బాగుపడింది. ఘనంగా ప్రకటించిన హామీలను నెరవేర్చలేక తమను గాలికొదిలేసిన ఉత్తమ్‌కు మరోసారి ఓటమి తప్పదనీ, ఇచ్చినమాటకు కట్టుబడి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన సైదిరెడ్డి విజయం తథ్యమనీ చెబుతున్నారు హుజూర్‌నగర్ ఓటర్లు.

# కమ్మలపై అంత చిన్నచూపా..?

## రేణుకాచౌదరి



**న్యూఢిల్లీ, అక్టోబర్27(సమ సమాజం):** కాంగ్రెస్ టికెట్ల కేటాయింపుపై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. టికెట్ల కేటాయింపుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతోన్న కమ్మ నాయకులకు తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. కమ్మ లీడర్లు అంటే అంత లోకువనా..? వారిని అంత తక్కువ అంచనా వేస్తున్నారా..? అని ప్రశ్నించారు. అంటే ఏదో పిల్లికి భిక్షం పెట్టినట్లు నాలుగు బిస్కెట్లు ఏసేస్తే కమ్మ నాయకులు ఊరుకుంటారా..? మీకు సీట్లు, ఆర్థికంగా కూడా చూసుకుంటామని ఇతర పార్టీలు ఆహ్వానిస్తున్నాయి. ఆ పని ఎందుకు కాంగ్రెస్ చేయలేకపోతుందని రేణుకా చౌదరి ప్రశ్నించారు. పార్టీ టికెట్ల కేటాయింపుల్లో సామాజిక న్యాయం జరగలేదని, బయట నుంచి వచ్చిన వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని రేణుకా చౌదరి ఆరోపించారు. మొదటి జాబితాపై ఆమె అసంతృప్తితో ఉన్నారు. డబ్బున్న వాళ్లకు కాదు, దమ్మున్నవారికి టికెట్లు ఇవ్వాలన్నారు రేణుకా చౌదరి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కమ్మలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని.. కమ్మ కులాన్ని కూడా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర, తెలంగాణ రాజకీయ పరిణామాల కారణంగా కమ్మ కులస్తులు ఆగ్రహంగా ఉన్నారన్నారు. కమ్మ కులస్తుల మనోభావాల్ని పరిగణలో తీసుకోవాలని హైకమాండ్‌ను కోరినట్లు రేణుకా చౌదరి తెలిపారు. అయితే ఎన్నికల డేట్ దగ్గరికి వచ్చే కొద్దీ కాంగ్రెస్‌ని వీడుతున్న వారి సంఖ్య పెరుగుతుండటం.. ఈ నేపథ్యంలోనే రేణుక చౌదరి పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేయటం చర్చనీయాంశం అవుతుంది.

# గాజాలో భూతల యుద్ధం ప్రారంభం



**రఫా, అక్టోబర్27(సమ సమాజం):** ఇజ్రాయెల్ యుద్ధ ట్యాంకులు గురువారం ఉత్తర గాజాలోకి అడుగు పెట్టాయి. హమాస్ స్థావరాలే లక్ష్యంగా భూతల దాడులు చేపట్టాయి. సుమారు 250 స్థావరాలే దాడు లు చేసినట్టు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఈ దాడుల్లో కొందరు మిలిటెంట్లను హతమార్చి వారి మౌలిక సదుపాయాలను, యాంటీ-ట్యాంక్ మిస్సైల్ లాంచింగ్ పొజిషన్లను ధ్వంసం చేసినట్టు తెలిపింది. తిరిగి యుద్ధట్యాంకులు వెనక్కి వచ్చేసినట్టు పేర్కొంది. మరోవైపు గాజా-లెబనాన్ సరిహ ద్దులో గురువారం వైమానిక, డ్రోన్ దాడులు చేసినట్టు పేర్కొన్నది. యుద్ధం కారణంగా మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది. మందుల కొరత వల్ల క్షతగాత్రుల ఇన్‌ఫెక్షన్ల రేటు కూడా పెరుగుతోంది. ఇదిలావుంటే, ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడికి ఇండియా-మధ్య ప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్ ఒక కారణమని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్‌తో కలిసి మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే తన అభిప్రాయా నికి ఆధారాలు లేవని.. ఇజ్రాయెల్ అనుసంధానత, ప్రాంతీయ అనుసంధానం కోసం తాము చేస్తున్న ప్రయత్నాల వల్ల ఈ దాడులు జరిగి ఉండొచ్చన్నారు.

# ఉమ్మడి నిజామాబాద్‌లో కారుజోరు

**కెసిఆర్ పోటీతో ఊరూరా ప్రచారహోరు ● గతంలో ఎప్పుడూ కానరాని హుషారు ● ప్రచారంలో వెనకబడ్డ కాంగ్రెస్,బిజెపి**

**నిజామాబాద్, అక్టోబర్27(సమ సమాజం):** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్‌లో జోష్ నెలకొంది. కామారెడ్డి బరిలో బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ పోటీకి దగడంతో ఇప్పుడు గతంలో ఎప్పుడూ లేని ఉత్సాహం కానవస్తోంది. కామారెడ్డి పోటీ ప్రభావం కాస్తా ఉమ్మడి జిల్లా అంతటా కానవస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా గులాబీ పార్టీకి ముందునుంచీ కంచుకోటగా ఉంటూ వస్తోంది. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి బిజెపి అభ్యర్థిగా ధర్మపురి అర్వింద్ గెలిచినా... బిజెపికి పెద్దగా ఎదుగుదల కానరాలేదు. బిఆర్ఎస్ ఎక్కడా తగ్గలేదు. అందుకు స్థానిక ఎన్నికలు కూడా రుజువు చేశాయి. ఆది నుంచి నేటి వరకు అన్ని ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీకే ఇక్కడి ప్రజలంతా జై కొడుతున్నారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే జోరు కనిపిస్తున్నది. కెసిఆర్ రాకతో రెట్టించిన ఉత్సాహంతో గులాబీ జెండాకు జిల్లాలో ప్రజామద్దతు వెల్లువెత్తుతున్నది. ఊరూరా అపూర్వ స్పందన లభిస్తున్నది. పార్టీ అభ్యర్థులకు మద్దతుగా సంఘాలకు సంఘాలే స్వచ్ఛందంగా ముందుకొస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో కారుకే మా ఓటు అని బహిరంగంగానే ప్రకటిస్తు న్నాయి. కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వయం గా గులాబీ దళపతి, సీఎం కేసీఆరే పోటీ చేస్తుండడంతో ఒక్కసారిగా పరిస్థితులు తారుమారు అయిపోయాయి. కామారెడ్డి మొదటి నుంచి బీఆర్ఎస్‌కు పెట్టని కోటగా నిలిచింది. అలాంటి గడ్డపై నుంచి స్వయంగా కేసీఆర్ వచ్చి పోటీ చేస్తుండడంతో ఉద్యమ కాలం నాటి సంగతులను ఇక్కడి ప్రాంత వాసులంతా గుర్తుకు తెచ్చుకుంటున్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నిలబెట్టడంలో ఉద్యమ కాలంలో కామారెడ్డి సైతం వేదికగా నిలిచింది. పెద్ద ఎత్తున ఉద్యమాలు జరగడానికి ఈ ప్రాంతం వేదికైంది. నాడు కేసీఆర్‌కు ఈ ప్రాంత ప్రజల మద్దతు పెద్ద ఎత్తున దక్కింది. ఇప్పుడు కూడా అదే స్థాయి లో ప్రజల మద్దతు ఉండబోతున్నది. ఇందులో భాగంగానే గ్రామాల్లో స్వచ్ఛం దంగా కేసీఆర్‌కు జై కొడుతూ కుల సంఘాల వారీగా తీర్మానాలు సైతం చేశారు. కేసీఆర్‌కే మూకుమ్మడిగా ఓట్లేసి గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ సైతం చేశారు. కారు జోరుకు కాంగ్రెస్, బీజేపీ ఇప్పటికే కుదేలయ్యా యని బిఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. ఎన్నికల షెడ్యూల్ రాకమునుపు నుంచే ఎన్నికల కదనరంగంలో బిఆర్ఎస్ దిగి ప్రజల్లోకి వెళ్తున్నది. నిత్యం ప్రజల్లోనే ఉంటూ బీఆర్ఎస్ శ్రేణులంతా కారు గుర్తుకే ఓటేసే విధంగా ప్రజలను చైతన్యం చేస్తున్నారు. స్పీకర్ పోచయారం శ్రీనివాసరెడ్డి, మంత్రి వేముల ప్రశాంతరెడ్డి లకు తోడుగా ఎమ్మెల్సీ కవిత కూడా ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంతో కాంగ్రెస్, బీజేపీలు డీలాపడి పోయాయని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు గుప్పిస్తున్నారు. అధినేత కేసీఆర్ ఆదేశాలతో ఎమ్మెల్యే అభ్యర్థు లంతా జోరుగా ప్రచార పర్వాన్ని చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికీ సగం మంది అభ్యర్థులను కూడా ప్రకటించలేదు. కెసిఆర్ మీద ఎవరు పోటీ చేస్తారో కాంగ్రెస్, బిజెపిలు తేల్చుకోలేదు. అందరికన్నా ముందే అభ్యర్థులను ప్రకటించిన గులాబీ పార్టీ ప్రచార పర్వంలో దూసుకెళ్తున్నది. బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కడకి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ అధినాయకత్వాల తీరుతో దిగువ శ్రేణి నాయకులు, కార్యకర్తలు గులాబీ జెండా వైపు చూస్తున్నారు. బీఆర్ఎస్ ఎన్నికల హామీలపై ప్రజల్లో సానుకూల స్పందన కనిపిస్తున్నది. అక్టోబర్ 15న సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను కర పత్రాల రూపంలో ఇంటింటికీ బీఆర్ఎస్ కార్యకర్తలు చేరవేస్తున్నారు. మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత చేయబోయే కార్యక్రమాలను వివరిస్తూ గులాబీ దళం ముందుకు సాగుతున్నది. ఆసరా పింఛన్ల మొత్తం పెంపు, రైతుబంధు పెట్టుబడి సాయం రూ.16వేలు, కేసీఆర్ బీమాప్రతి ఇంటికి ధీమా వంటి విప్లవాత్మకమైన పథకాలపై ఇప్పటికే జనాల్లో చర్చ చేస్తున్నారు. బీమా పథకంపై అందరిలోనూ ఆసక్తి పెరిగింది. మహిళా భృతి అంశంపైనా అనుకూలతలు ఏర్పడ్డాయి. మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను ఇంటింటికెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఇక కామారెడ్డి జిల్లాలో స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి విరామం లేకుండా ప్రజల మధ్యే తిరుగుతున్నారు. జుక్కల్‌లో హన్మంత్ షిండే, ఎల్లారెడ్డిలో జాజాల సురేందర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. నిజామాబాద్ జిల్లాలోనూ ప్రచార కార్యక్రమాలు వినూత్నంగా జోరుగా సాగుతున్నాయి. ఆర్మూర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి నేతృత్వంలో వందలాది మంది కార్యకర్తలు గులాబీ పార్టీ విజయం కోసం జోరుగా ప్రచారం చేస్తున్నారు. వాహనాల ర్యాలీలతో పాటుగా సోషల్ మీడియాలోనూ జీవన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులపై పెద్ద ఎత్తున ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేస్తూ ఇంటింటికీ కేసీఆర్ పరిపాలన గొప్పతనాన్ని వివరిస్తున్నారు. బా ల్కొండ నియోజకవర్గంలో ఇప్పటికే జోరుగా ప్రచా రం చేశారు. రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మాతృవియోగం కలగడంతో కాసింత బ్రేక్ పడింది. బోధన్‌లో ఎమ్మెల్యే షకీల్ ఆయన భార్య ఫాతిమా ప్రచారం చేస్తున్నారు. నిజామాబాద్ అర్బన్‌లో ఎమ్మెల్యే బిగాల గణెశ్ గుప్తా డివిజన్ల వారీగా ప్రచారం చేస్తుండడంతో పాటు కుల సంఘాలతో ప్రత్యేక భేటీలు నిర్వహిస్తున్నారు. నిజామాబాద్ అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. నిజామాబాద్ రూరల్‌లోనూ జోరు కనిపిస్తోంది. నిజామాబాద్ అర్బన్, బోధన్ నియోజకవర్గాలకు బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా నియమితులైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం ప్రజల్లోకి వెళ్తున్నారు. తనదైన శైలిలో ప్రసంగిస్తూ జాతీయ పార్టీల తీరును ఎండగడుతున్నారు.




# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిఆర్ఎస్ పాలన : ఇంద్రకరణ్‌రెడ్డి



**నిర్మల్, అక్టోబర్27(సమ సమాజం):** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని, ప్రజా, రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే మరోసారి బీఆర్ఎస్ ను ఆశీర్వదించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ నుంచి మంత్రి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పలు వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ..ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వృద్ధులను, మహిళలను ఆప్యాయంగా పలుకరిస్తూ..అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు కేసీఆర్ మేనిఫెస్టోను వివరిస్తూ..మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్న హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. కేసీఆర్ భరోసా పేరుతో ప్రవేశపెట్టి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు. ఆలు లేదు చూలు లేదు..కొడుకు పేరు సోమలింగయ్య అన్నట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని ఎద్దేవా చేశారు. రైతుబంధు ఆపాలని కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. రైతు వ్యతిరేఖ కాంగ్రెస్ పార్టీని అడుగడుగునా నిలదీయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు మంత్రి బంగల్‌పేట్‌లోని మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు.

# జమిలికి 30 లక్షల ఈవీఎంలు అవసరం!



**న్యూ ఢిల్లీ, అక్టోబర్27(సమ సమాజం):** జమిలి ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘానికి సుమా రు 30 లక్షల ఈవీఎంలు అవసరమవుతాయని, సన్నద్ధతకు ఏడాదిన్నర సమయం అవసరమని ప్ర భుత్వ వర్గాలు వెల్లడించాయి.జమిలి నిర్వహణ సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి కోవింద్ నేతృ త్వంలో కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జమిలి ఎన్నికల రోడ్‌మ్యాప్‌ను లా కమిషన్ ..కమిటీకి అందజేసింది.

# ఎర్రబెల్లి నామినేషన్ ఖర్చులకు రూ. పదివేల రూపాయలు అందజేత



**జనగామ, అక్టోబర్27(సమ సమాజం):** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావునామినేషన్ ఖర్చులకు రాయపర్తి, తొర్రూరు, పెద్ద వంగర కుట్టు శిక్షణ ట్రైనర్లు 10 వేల రూపాయలు జమ చేసి ఇచ్చారు. ప్రభుత్వ పేదరిక నిర్మూలన సంస్థ, ఎర్రబెల్లి ట్రస్టు అధ్వర్యంలో గత కొద్ది రోజులుగా ఉచిత శిక్షణ కొనసాగుతున్నది. కాగా, శిక్షణ ఇచ్చిన ట్రైనర్లు తమ కృతజ్ఞతను చాటుకుంటూ, చందాల రూపంలో వేసుకొని ఆ మొత్తాన్ని మంత్రి ఎర్రబెల్లికి శుక్రవారం అందజేసి తమ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి వారికి ధన్యవాదాలు తెలిపారు.

# మేజర్ల ప్రేమ వివాహాలను పెద్దలు కాదనలేరు



**న్యూఢిల్లీ, అక్టోబర్27(సమ సమాజం):** మేజర్లయిన పిల్లల పెళ్లిళ్లను పెద్దలు అడ్డుకోలేరని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. వివాహానికి తగిన వయసు కలిగిన యువతీయువకులు తమకు ఇష్టమైన భాగస్వా మిని వివాహం చేసుకోవచ్చని, ఇటువంటి సందర్భంలో ఆ జంటల వివాహానికి తల్లిదండ్రులు లేదా వారి కుటుంబ సభ్యులు అభ్యంతరం చెప్పలేరని, రాజ్యాంగం ఆ జంటకు రక్షణ కల్పిస్తుందని ఢిల్లీ హైకోర్టు తేల్చిచెప్పింది. తల్లిదండ్రుల ఇష్టానికి వ్యతిరేకంగా వివాహం చేసుకున్న జంటలకు పోలీసు లు రక్షణ కల్పిస్తారని, అవసరమైన పక్షంలో వారి కుటుంబ సభ్యులకు కూడా పోలీసులు రక్షణ అం దిస్తారని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. భార్యాభర్తల వివాహ హక్కును ఏ విధంగానూ తక్కువ చేయకూ డదని, ఇలాంటి జంటలకు రక్షణ కల్పించాల్సిన రాజ్యాంగపరమైన బాధ్యత ఆ రాష్ట్రంపై ఉందని జస్టిస్ తుషార్ రావు గేదెల అభిప్రాయపడ్డారు. ఢిల్లీ హైకోర్టు ఒక కేసులో.. తల్లిదండ్రుల ఇష్టానికి విరుద్ధంగా వివాహం చేసుకున్న ఒక జంటకు పోలీసు రక్షణ కల్పిస్తూ, మేజర్లయిన యువతీయువకు లు తమకు ఇష్టమైన వ్యక్తిని వివాహం చేసుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందని కోర్టు పేర్కొం ది. తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఒక జంట న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. వీరిలో భర్తపై నమోదైన తప్పుడు ఎఫ్ఐఆర్‌ను గత ఆగస్టులో కోఆర్డినేట్ బెంచ్ రద్దు చేసిందని జస్టిస్ గేదెలకు చెప్పారు. కాగా ఎఫ్ఐఆర్ పెండింగ్‌లో ఉన్న సమయంలోనే వారు వివాహం చేసుకుని, ఆనందంగా జీవిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ దంపతులకు హాని జరగకుండా చూసుకోవాలని ఢిల్లీ హైకోర్టు పోలీసులను ఆదేశించింది.

# కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరక పార్టీ

**రైతుబంధుపై ఇసికి ఫిర్యాదు దుర్మార్గం**

**రైతులు ఓట్లు వేయరనే ఇలాంటి చర్యలు**

**ఈ ఎన్నికల్లో వారికి రైతులు బుద్ధి చెప్పడం ఖాయం**

**ఇసికి ఫిర్యాదుపై మండిపడ్డ మంత్రి ఎర్రబెల్లి**



**వరంగల్, అక్టోబర్27(సమ సమాజం):** రైతులకు కాంగ్రెస్ వ్యతిరేకమని మరోమారు రుజువయ్యిందని,ఇవాళ రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. మూడుగంటల కరెంట్ చాలన్నోళ్లు ఇప్పుడు, రైతుబంధు ఆపాలని చేస్తున్న ప్రయత్నాలు ఆ పార్టీ నిజస్వరూపాన్ని మరోమారు బయటపెట్టిందని అన్నారు.2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉండి నీళ్లు ఇవ్వకపోయినా నీటి తీరువా వసూలు చేశారు. పండిన పంటలను కొనలేదు. మోటార్లు కాలే పరిస్థితి. పాములు, తేళ్లు కుట్టి చనిపోయిన పరిస్థితి. ఇవాళ ఆ పరిస్థితి లేదు. 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సాగునీటి సౌకర్యం అందించాం. పండిన పంట కొంటున్నాం. రైతును రాజు చేశాం. ఈ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమని మంత్రి హెచ్చరించారు. ఈ ఎన్నికల ముందే కాంగ్రెస్ తాను రైతులకు వ్యతిరేకమని తనకుతానుగా ఒప్పుకుందని అన్నారు. తెలంగాణ రైతులకు రైతుబంధు సకాలంలో దక్కొద్దని కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తోంది అని మంత్రి ధ్వజమెత్తారు. రైతులు మీ డిపాజిట్లు గల్లంతు చేస్తారని రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుందని ఎర్రబెల్లి ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌ను కలిసి యాసంగి రైతుబంధు ఆపాలని ఫిర్యాదు చేయడం దారుణమని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎంత వ్యతిరేకత ఉందనేది ఈ ఫిర్యాదుతో తెలుస్తుందన్నారు. రైతుబంధు కొత్త పథకం కానే కాదని, గత ఆరు సంవత్సరాలుగా నడుస్తోందని, ఇప్పటి వరకు 11 సార్లు 11 విడతలుగా రూ. 75 వేల కోట్లు నేరుగా రైతులకు బదిలీ చేశామని గుర్తు చేశారు. నాకు తెలిసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున రైతులకు నగదు బదిలీ చేయలేదని, ఇలాంటి అద్భుత పథకాల సృష్టికర్త కేసీఆర్ అని మంత్రి స్పష్టం చేశారు. రైతాంగాన్ని ఎలా ఆదుకోవాలో అన్న రీతిలో ఈ దేశానికి దశ దిశ చూపించినరు కేసీఆర్ అని అన్నారు. రైతుబంధును కేంద్రం కాపీకొట్టి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి అని తెచ్చింది వాస్తవం కాదా అని చెప్పాలని అన్నారు. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ తరహాలో అమలు చేస్తున్నాయి. రైతులు కాంగ్రెస్ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదని ఈ రోజు కాంగ్రెస్ పార్టీకి అర్థమైపోయిందని, అందుకే ఇలాంటి ఫిర్యాదు చేసిందన్నారు. కాంగ్రెస్ తలకిందుల తపస్సులు చేసినా కాంగ్రెస్ పార్టీకి రైతులు ఓటు వేయరని అన్నారు. 69 లక్షల మంది రైతులకు నగదు బదిలీ కింద రైతుబంధు పథకం అమలవుతుంది. ఈ 69 లక్షల మంది రైతులు బీఆర్ఎస్‌కు ఓటేస్తారని, కక్షపూరితంగా, కుట్రతో కాంగ్రెస్ వ్యవహరిస్తోందని మంత్రి మండిపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా రైతుబంధును కేసీఆర్ ప్రారంభించారు. ప్రజలకు ఏం కావాలో ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న నేత కెసిఆర్ అన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక ప్రభుత్వం అని స్పష్టం చేశారు. వారి హయాంలో రైతులకు కరెంట్ సరిగా ఇవ్వలేదన్న విషయం తెలంగాణ యావత్తూ తెలుసన్నారు.

# చాక్లెట్లలో ప్రమాదకరమైన లోహ పదార్థాలు


(మొదటి పేజీ తరువాయి) నరాల వ్యవస్థ,



రోగని రోధక వ్యవస్థ, మూత్ర పిండాలు దెబ్బతింటాయని తెలిపింది. ముఖ్యంగా గర్భిణులు, చిన్నారులు ఎక్కువగా నష్టపోతారని వివరించింది.

# కుట్టు మిషన్ రూపకర్త సింగర్

## కనిపెట్టి ప్రపంచాన్నే మార్చేశాడు



**న్యూఢిల్లీ, అక్టోబర్27(సమ సమాజం):** కుట్టు మిషన్ రూపకర్త ఐజాక్ మెరిట్ సింగర్ జననం ..ఇదొక సరికొత్త వస్త్ర ప్రపంచాన్ని సృష్టించింది.. వినూత్న రీతుల్లో.. విభిన్న రంగుల్లో.. వివిధ రకాల డ్రెస్సులు మనముందు ఉంటున్నాయి. కొందరు ఫేషన్ అంటారు. మరికొందరు ప్యాషన్ అంటారు. కొత్త కొత్త మోడల్స్‌తో మోడ్రన్ ట్రెండ్‌ను సెట్ చేస్తున్నది వస్త్రం. వస్త్రం పుట్టుక ఏంటి.. అది వస్త్రమెలా అయ్యింది? విభిన్న రీతుల్లో ఎలా డిజైన్ చేయగలుగుతున్నారు? బట్టల్ని కుట్టే సాధనాన్ని ఏమంటారు. దానిని ఎవరు కనిపెట్టడమే అద్భుతం. ఆధునిక యుగంలో కుట్టుమిషన్ లేని జీవితాన్ని ఊహించగలేం. మొదట్లో కుట్టుపని అంతా చేతులతోనే జరిగేది. అలా ఎంతసేపు కుడతాం ఎన్ని బట్టలని కుడతాం.. అందుకే ఐజాక్ మెరిట్ సింగర్ అనే సాదాసీదా వ్యక్తి ఇప్పుడు మనం వాడుతున్న కుట్టు మిషన్‌ను రూపొందించాడు. అయితే మెరిట్ సింగర్ కన్నా ముందు కుట్టుమిషన్‌ను ఎలియాస్ హోవే అనే అమెరికన్ కనిపెట్టాడు. కానీ ఆధునిక పద్ధతుల్లో నేటి పరిస్థితులకు అనుగుణంగా కుట్టుమిషన్‌ను చేసిపెట్టింది మాత్రం సింగరే అని చెప్పొచ్చు.సింగర్ అక్టోబర్ 27, 1811న జన్మించాడు. సాధారణ మధ్యతరగతి కుటుంబం. అమెరికాలోని న్యూయార్క్ పిట్స్‌టౌన్‌లో వాళ్ల నివాసం. జర్మనీ నుంచి వలస వచ్చిన యూదు కుటుంబం. తండ్రి ఆడమ్ సింగర్.. తల్లి రూత్ బెన్సన్. రోజూ ఏదో ఒక పనిచేస్తేనే కుటుంబం గడిచేది. వాళ్ల నాన్న ఏదో కూలీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించే వాడు.సింగర్ కుట్టుమిషన్ విప్లవాత్మకమైంది. మిగతా అన్ని యంత్రాలను కాకుండా మహాత్మాగాంధీ సింగర్ కుట్టుమిషన్ గురించి చాలా సందర్భాల్లో మెచ్చుకున్నాడు. ఇప్పటివరకు కనిపెట్టిన కొన్ని ఉపయోగకరమైన ఆవిష్కరణల్లో సింగర్ కుట్టుమిషన్ ఒకటి అంటూ ప్రశంసించారు. సింగర్ ఆవిష్కరణకు మార్కెట్లో మంచి గిరాకీ ఏర్పడింది. దీంతో సింగర్ కుట్టుమిషన్‌ల తయారీ సంస్థ ఏర్పాటుచేశాడు. సింగర్ కంపెనీ అమెరికాలోని మొట్టమొదటి బహుళజాతి సంస్థల్లో ఒకటిగా నిలువడం విశేషం. అతడే మొదటిసారిగా కుట్టుమిషన్‌ను కనిపెట్టకపోయినప్పటికీ అతడు తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను పరిశీలించి పేటెంట్ కూడా సంపాదించుకున్నాడు

# కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

## కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కరెంట్ కష్టాలు : పద్మాదేవేందర్




**మెదక్, అక్టోబర్27(సమ సమాజం):** సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పార్టీలో కొత్తగా చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెప్ పార్టీ నాయకులు మాయ మాటలతో ఓట్ల కోసం వస్తున్నారు. అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మళ్లీ కాగ్రెస్ పార్టీకి ఓటెస్తే కరెంట్ కోతలతో రాష్ట్రం చీకట్లోకి వెళ్తుందన్నారు. సాగుకు మూడు గంటల కరెంట్ చాలన్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తించి మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల మాటలు విని ఆ పార్టీకి ఓటు వేశారో ఇక అంతేగతి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుతం కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరో మారు అవకాశం ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో ప్రస్తుతం కనిపిస్తున్న అభివృద్ధి చాలా బాగున్నదని, పది సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు.

# త్వరలో నేరచట్టాల బిల్లుకు ఆమోదం

ప్రజాధికారాలను సురక్షితంగా ఉంచడమే ధ్యేయం

నేడు భారత్‌లో సవాళ్లు విసురుతున్న వ్యవస్థీకృత నేరాలు

ఐపీఎస్‌ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో అమిత్ షా



**హైదరాబాద్, అక్టోబర్27(సమ సమాజం):** 75వ బ్యాచ్ ఐపీఎస్ ట్రైనీలు శిక్షణా కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా వచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న 175 మంది ఐపీఎస్‌లకు తమ సందేశాన్ని ఇచ్చారు. త్వరలోనే ఆంగ్లేయుల మూడు చట్టాలను మార్పు చేసి.. కొత్త చట్టాలతో భారత్ ముందుకు సాగుతోందని తెలిపారు. వివిధ రకాల వ్యవస్థీకృత నేరాలు నేడు భారత్‌లో సవాళ్లు విసురుతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. క్రిప్టో కరెన్సీతో దేశ ఆర్థికవ్యవస్థ బలహీనానికి యత్నిస్తున్నారని.. హవాలా, నకిలీ నోట్ల కట్టడికి మరింత పటిష్ఠంగా పోరాడాలని సూచించారు. శిక్షణ పూర్తైన ఐపీఎస్?లు ఈ సమస్యలపై పోరాడతారనే నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. : హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో 75వ బ్యాచ్ ఐపీఎస్‌ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ముఖ్య అతిథిగా కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. ట్రైనీ ఐపీఎస్‌ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ బ్యాచ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 175 మంది ట్రైనీ ఐపీఎస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. టాపర్?గా నిలిచిన కాలియాకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం తెలుగు రాష్ట్రాలకు 14 మంది ట్రైనీ ఐపీఎస్‌ల ను కేటాయించారు. : ఆంగ్లేయుల కాలం నాటి 3 నేర చట్టాలు సీఆర్‌పీసీ, ఐపీసీ, ఎవిడెన్స్?ను మార్చాల్సి ఉందని అమిత్ షా అభిప్రాయపడ్డారు. మూడు చట్టాల్లో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసి.. పార్లమెంటు ముందు ఉంచిందని గుర్తు చేశారు. త్వరలోనే నేర చట్టాలకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందుతుందని అమిత్ షా అన్నారు. ఆంగ్లేయుల చట్టాలు పోయి.. భారత్ చేసిన కొత్త చట్టాలతో ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. శాసనాలను సురక్షితంగా ఉంచడమే పాత చట్టాల ఉద్దేశమని..ప్రజల అధికారాలను సురక్షితం గా ఉంచడం కొత్త చట్టాల ఉద్దేశమని వివరించారు. శం శతాబ్ది ఉత్సవాల్లో ఉన్నప్పుడు ప్రస్తుత ట్రైనీ ఐపీఎస్‌లు కీలక స్థానాల్లో నిలబడతారు. దేశం రుణం తీర్చుకోవటానికి మీకు ఎంతో మంచి అవకాశం లభించింది. దేశాన్ని ప్రపంచంలోనే ముఖ్య స్థానంలో నిలపడానికి మీకు సదవకాశం వచ్చింది. దేశాన్ని రాబోయే 25ఏళ్లలో ప్రపంచంలో అన్ని రంగాల్లో నిలిపేందుకు ప్రధాని మోదీ ప్రణాళిక రచించారు. దీన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మీరంతా మీవంతు పాత్ర పోషించాలి. ఎన్పీఏ ఏర్పడిన 75 ఏళ్లలో ఎంతో మంది ఐపీఎస్‌లకు ఇక్కడ శిక్షణ పూర్తి చేసుకొని దేశానికి సేవ అందించారని తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించామని.. ఐపీఎస్? శిక్షణ పొందిన వారిలో మహిళలు ఉన్నారని అమిత్ షా తెలిపారు. ఎన్నో సంఘర్షణల తర్వాత భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిందని.. మహనుభావుల బలిదానాల ద్వారా స్వాతంత్ర్యం లభించిందని చెప్పారు. నేడు విశ్వయవనికపై భారత్ సత్తా చాటుతోందని ఉద్ఘాటించారు. కర్తవ్య నిర్వహణలో 36 వేలకు పైగా పోలీసులు బలిదానాలు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం సూర్యాపేటలో బీజేపీ నిర్వహించే బహిరంగ సభలో అమిత్ షా పాల్గొననున్నారు.

# 30న బాన్సువాడ..3న ఆర్మూర్

## కెసిఆర్ సభల కోసం భారీగా ఏర్పాట్లు

స్వయంగా పర్యవేక్షిస్తున్న పోచారం, జీవన్ రెడ్డి




**కామారెడ్డి, అక్టోబర్27(సమ సమాజం):** బాన్సువాడ పట్టణంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న పార్టీ బహిరంగ సభకు సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో బిఆర్ఎస్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఇక్కడి కామారెడ్డి న ఉంచి అభ్యర్థిగా కెసిఆర్ రంగంలో ఉండడంతో పార్టీలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పనిచేస్తున్నారు. ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. సభ ఏర్పాట్లలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండాచూడాలని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. సభా ఏర్పాట్లను ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. భారీ ఎత్తున పార్టీ శ్రేణులు హాజరుకానున్న నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మండలాల నుంచి వచ్చే వాహనాలకు పార్కింగు ఏర్పాట్లను చేయాలని స్పీకర్ పోచారం సూచించారు. అలాగే ఎన్నికల ప్రచారంలో భాగంగా నవంబర్ 3న ఆర్మూర్‌లో సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని ఆలూర్ బైపాస్ రోడ్డులో సభాస్థలి ఏర్పాటు కోసం స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పరిశీలించారు. సభా స్థలి ఏర్పాటు, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. జీవన్‌రెడ్డి స్వయంగా ట్రాక్టర్‌తో సభాస్థలి ప్రదేశాన్నిశుభ్రం చేశారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాటలు విని, వారికి అసెంబ్లీ ఎన్నిక ల్లో ఓటు వేసి గెలిపిస్తే ప్రభుత్వం ఏర్పడి సుమారు ఆరు నెలలు గడుస్తున్నా.. ఇచ్చిన హామీలన్నీ బూటక మని తేలిందని జీవన్ రెడ్డి అన్నారు. ఆరు నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజ స్వరూపం బయటపడిందన్నారు. ఎన్నికలకు ముందు వారు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని వాపోయారు. తెలంగాణలో మంచి పాలన కొనసాగు తున్నదని, కాంగ్రెస్ నాయకుల మాటలు విని ఆ పార్టీకి ఓటు వేశారో ఇక అంతేగతి అన్నారు. తాము పడుతున్న కష్టాలు మీరు పడొద్దని, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తు తం కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరో మారు అవకాశం ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో ప్రస్తుతం కనిపిస్తున్న అభివృద్ధి చాలా బాగున్నదని, పది సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. తాము మోసపోయి నట్లు ఇక్కడి ప్రజలు మోసపోవొద్దని కర్నాటక ప్రజలే అంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన ఐదు పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కుటుంబ పెద్దకు రెండు వేల రూపాయలు, పది కిలోల ఉచిత బియ్యం వంటి హామీలు ఏవీ అమలు కావడం లేదన్నారు. పేదలు, రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను అన్ని రాష్ట్రాలు అనుసరించాలని చూస్తున్నాయని అన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి

బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు పురోగతి సాధ్యం

కేంద్రమాజీమంత్రి వేణుగోపాలాచారి



**ఆదిలాబాద్,అక్టోబర్27(సమ సమాజం):** కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిచిందని కేంద్రమాజీమంత్రి, ఇరిగేషన్ కార్పోరేషన్ ఛైర్మన్ వేణుగోపాలాచారి అన్నారు. పదేళ్లలో తెలంగాణ వ్యవసాయరంగ స్వరూపం మారిపోయిందన్నారు. అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమని, తెలంగాణలోని అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని చారి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్‌తోనే తెలంగాణ అద్భుతం గా అభివృద్ధి చెందుతున్నదని, కృష్ణా, గోదావరి నుంచి వందల కిలో మీటర్ల మేర నీటిని తీసుకొచ్చి.. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నామని మాజీమంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత హైదరాబాద్ నగరం విద్యుత్, తాగునీరు, శాంతి భద్రతల వంటి కీలకమైన అంశాలపై దృష్టి సారించి వాటిని బలోపేతం చేయడంలో విజయం సాధించినట్లు చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించే విధంగా మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనీకతతో కృష్ణా, గోదావరి నుంచి వందల కిలో మీటర్ల మేర నీటిని తీసుకువచ్చి హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీరుస్తున్నా మన్నారు. ఇదే అభివృద్ధి కొనసాగాలన్నా.. అన్ని వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నా బీఆర్ఎస్ తోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. పనిచేసే ప్రభుత్వానికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే హైదరాబాద్‌లో మౌలిక వసతుల కల్పన వేగంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. నగర ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశాన్ని తన వైపు తిప్పుకున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. మన కళ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి చూసి సీఎం కేసీఆర్‌ను ఆశ్వీదించాలని కోరారు. ఎన్నికల సమయంలో అనేక పార్టీల నాయకులు గ్రామాలకు వచ్చి అసత్య ప్రచారం చేస్తారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 70 ఏండ్ల పాలనలో కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలను నమ్మొద్దన్నారు. తెలంగాణ రాష్ట్రం విద్య, వైద్యం, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, 24 గంటల కరెంట్, కేసీఆర్ కిట్, రైతు బీమా, రైతు బంధు పథకాలను కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వటం లేదో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నది ఏకైక కేసీఆర్ ప్రభుత్వమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సి నిధులను ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటోందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ సర్కారు తిరిగి భారీ మెజార్టీతో అధికారంలోకి వస్తుందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని ప్రజలు అశ్వీదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ అమలు చేస్తున్నట్లు తెలిపారు. గృహలక్ష్మి పథకంలో ఇండ్లు కట్టుకునే వారికి తప్పక ఇండ్లు మంజూరు చేస్తామన్నారు.

# దేశంలో అత్యున్నత విద్యాసంస్థగా బెంగళూరు ఐఐఎస్‌సీ ఎంపిక

**లండన్, అక్టోబర్27(సమ సమాజం):** ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థలకు సంబంధించి 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్' విడుదలయ్యాయి. మనదేశం నుంచి అత్యున్నత విద్యాసంస్థగా బెంగళూరులోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్' (ఐఐఎస్‌సీ) నిలిచింది. 2024 ఏడాదికి ర్యాంకింగ్స్‌లో అమెరికా, బ్రిటన్‌లకు చెందిన ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు తొలిస్థా నాల్లో నిలిచి సత్తా చాటాయి. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయం, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం మొదటి రెండు స్థానాల్లో ఉంటే.. బ్రిటన్‌కు చెందిన ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ వర్సిటీలు 4, 5 ర్యాంకుల్లో ని లిచాయి. ఇంపీరియల్ కాలేజ్ లండన్ పదో ర్యాంకులో ఉంది. భారతదేశానికి సంబంధించినంత వరకు ఫిజికల్ సైన్స్, ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, లైఫ్ సైన్స్ స్జబెక్టుల్లో బెంగళూరు ఐఐఎస్‌సీ అగ్రస్థానంలో నిలిచింది. ఈ సంస్థ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లలో 100-125 ర్యాంకుల కేటగిరీ లో; ఫిజికల్ సైన్స్‌లో 201-250 ర్యాంకుల కేటగిరీలో ఉంది. లైఫ్ సైన్సెస్‌లో 201-250 ర్యాంకుల కేటగిరీలో స్థానం దక్కించుకుంది. తెలంగాణ నుంచి హైదరాబాద్ ఐఐటీకి ఇంజినీరింగ్ విభాగంలో 201-600 ర్యాంకుల కేటగిరీలో స్థానం లభించింది. ఇంజినీరింగ్ కేటగిరీలో అన్నా విశ్వవిద్యాలయం 301-400 ర్యాంకుల కేటగిరీలో చోటు దక్కించుకోగా.. జామియా మిల్లియా ఇస్లామియా, లవ్లీ ప్రొఫె షనల్ యూనివర్సిటీ, శూలిని యూనివర్సిటీ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్; శిక్షా 'ఒ' అనుసంధాన్ డీమ్డ్ యూనివర్సిటీలు 401-500 ర్యాంకుల కేటగిరీలో నిలిచాయి. అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ, ఐఐటీ గువాహటి, విట్ యూనివర్సిటీ వంటివి 201-600 ర్యాంకుల కేటగిరీలో ఉన్నాయి.601-800 ర్యాంకుల కేటగిరీలో అమిటీ యూనివర్సిటీ, అమృత విశ్వవిద్యాపీఠం, బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్- పిలాని, ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీ, ఐఐటీ (ఇండియా స్కూల్ ఆఫ్ మైన్స్) ధన్‌బాద్, ఐఐటీ పట్నా ఉన్నాయి. ఇంజినీరింగ్ కాకుండా ఇతర విభాగాల్లో ప్రతిష్ఠాత్మక ఢిల్లీ విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయాలు ఆర్ట్స్, హ్యూమానిటీ స్ స్జబెక్టులకు సంబంధించి 501-600 ర్యాంకుల కేటగిరీలో నిలిచాయి. సైకాలజీలో భారతదేశం నుం చి ఈ జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక వర్సిటీ.. ఢిల్లీ విశ్వవిద్యాలయం. ఈ విద్యాసంస్థ 401- 500 ర్యాంకుల కేటగిరీలో స్థానం సంపాదించింది. వాణిజ్యం-అర్థశాస్త్రాల్లో జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ ఇదే కేటగిరీలోకి వచ్చింది. క్లినికల్ అండ్ హెల్త్‌లో మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ 201-250 ర్యాంకుల కేటగిరీలో నిలవగా, సామాజిక శాస్త్రాల్లో లవ్లీ ప్రొఫె షనల్ యూనివర్సిటీ 401-500 ర్యాంకుల కేటగిరీలో చోటు దక్కించుకున్నాయి.

# నేడు తెలంగాణ పర్యటనకు కర్ణాటక డిప్యూటీ సీఎం



**హైదరాబాద్, అక్టోబర్27(సమ సమాజం):** నేడు తెలంగాణలో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పర్యటించనున్నారు. అలాగే, ఎల్లుండి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సైతం టీకాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. తాండూరు, పరిగి, చేవెళ్ల నియోజక వర్గాలలో డీకే శివకుమార్ ప్రచారం చేయనున్నారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు తాండూరు.. సాయంత్రం 4 నుంచి 5 వరకు పరిగి, అలాగే, సాయంత్రం 6 నుంచి 7 వరకు చేవెళ్లలో డీకే శివకుమార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఇక, కాంగ్రెస్ రెండో విడత అభ్యర్థుల జాబితా విడుదల అవుతున్న నేపథ్యంలో హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో హస్తం పార్టీ నేతలు సమావేశం కానున్నారు. రేపటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ మలి విడత ప్రచారం స్టార్ట్ కానుంది. దీంతో ఈ ప్రచారానికి సంబంధించిన అంశాలపై ఈ మీటింగ్ లో కాంగ్రెస్ నాయకులు చర్చించనున్నారు. అయితే, ఎల్లుండి తెలంగాణకు రానున్న మల్లికార్జున ఖర్గే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఎల్లుండి (ఆదివారం) మధ్యాహ్నం రెండు గంటలకు సంగారెడ్డిలో కార్నర్ మీటింగ్ లో పాల్గొననున్నారు.. అలాగే, నర్సాపూర్‌లో సాయంత్రం నాలుగు గంటలకు కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నారు.. ఇక, చివరగా సాయంత్రం ఆరు గంటలకు మెదక్‌లో ఖర్గే పాదయాత్ర చేయనున్నారు. అయితే, కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేస్తుండటంతో గులాబీ పార్టీకి కౌంటర్ ఇచ్చేందుకు కర్ణాటకకు చెందిన మల్లికార్జున ఖర్గే, డీకే శివకుమార్‌ల తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దించింది.

# హస్తం గూటికి చేరిన రాజగోపాల్ రెడ్డి

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న రవీందర్ రెడ్డి, సంతోష్ కుమార్



**హైదరాబాద్,అక్టోబర్27(సమ సమాజం):** భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హస్తం గూటికి చేరారు. గురువారం రాత్రి కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రే సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాజగోపాల్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ టి. సంతోష్ కుమార్ కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గురువారం ఉదయమే ఢిల్లీ చేరుకున్న రాజగోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి మధ్యాహ్నం ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిశారు. ఆయనతో సుమారు 40 నిమిషాల పాటు మంతనాలు సాగించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాపై ఆ పార్టీ అధిష్టానం ఢిల్లీలో కసరత్తు చేస్తున్న సమయంలోనే ఈ ముగ్గురు నేతలు ఢిల్లీలో అధిష్టానం పెద్దలతో సమావేశాలు నిర్వహించారు. అయితే తాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు పోటీ చేస్తున్న గజ్వేల్ నుంచి పోటీ చేయడానికి సైతం సిద్ధంగా ఉన్నానంటూ రాజగోపాల్ రెడ్డి చెప్పినట్టు తెలిసింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని చెప్పినట్టు సమాచారం. కేసీ వేణుగోపాల్‌తో పాటు మరికొందరు పార్టీ పెద్దలను ముగ్గురు నేతలు భేటీ అయ్యారు. గురువారం రాత్రి గం. 9.30 సమయంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిశారు. అనంతరం వారంతా మహారాష్ట్ర సదన్‌లో మాణిక్ రావ్ ఠాక్రేను కలిశారు. ఆయన సమక్షంలోనే కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని కూడా తీసుకున్నారు. శుక్రవారం ఉదయం గం. 9.30కు కాంగ్రెస్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సమావేశం ఉన్నందున.. టికెట్ ఆశిస్తున్న ఈ ముగ్గురు నేతలు ఆ సమయానికి పార్టీలో చేరి ఉంటేనే అభ్యర్థిత్వాలను పరిశీలించడం సాధ్యపడుతుందని కాంగ్రెస్ అధిష్టానం తేల్చి చెప్పింది. దీంతో శుక్రవారం రాహుల్ గాంధీ సమక్షంలో పార్టీలో చేరాలనుకున్న రాజగోపాల్ రెడ్డి తదితరులు గురువారం రాత్రే పార్టీ కండువగా కప్పుకోవాల్సి వచ్చింది. శుక్రవారం ఉదయం గం. 9.00కు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో రాజగోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సంతోష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవనున్నారు. అనంతరం ఖర్గే సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశానికి హాజరుకానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం లోగా పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశం ముగించి, టీ-కాంగ్రెస్ నాయకత్వం హైదరాబాద్ తిరుగు ప్రయాణం కానున్నట్టు తెలిసింది. అక్టోబర్ 28 నుంచి ప్రారంభించనున్న కాంగ్రెస్ పార్టీ బస్సు యాత్ర నేపథ్యంలో నేతలు కసరత్తును శుక్రవారం మధ్యాహ్నానికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఇందుకు సంబంధించిన వర్క్ అవుట్ కూడా పూర్తి చేసినట్టు తెలిసింది.

# రూ.4 కోట్ల 55 లక్షల విలువైన బంగారం పట్టివేత

(మొదటి పేజీ తరువాయి) కిలోల బంగారాన్ని గుర్తించారు. అయితే సరైన పత్రాలు చూపించకపోవడంతో దానిని సీజ్ చేశారు. పట్టుబడ్డ బంగారం విలువ రూ.4 కోట్ల 55 లక్షలు ఉంటుందని చెప్పారు. బంగారాన్ని గుజరాత్ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నారని చెప్పారు.

# కులం, మతం చూసి గుణం చూసి ఓటేయ్యండి మంత్రి కెటిఆర్




(మొదటి పేజి తరువాయి) ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో యువకులు, బీఆర్ఎస్ యూత్ నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. సిరిసిల్ల చరిత్రలో మొదటిసారి 2014లో సిరిసిల్ల ఎమ్మెల్యేకు మంత్రి పదవి వచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు. తనకో గుర్తింపు ఉందంటే, దానికి కారణం మీరే. పద్నాలుగు సంవత్సరాలుగా తన పనితీరు మీ ముందుంది. మీ తలరాత రాసుకునేది మీరే, దాన్ని మంచిగా ఉపయోగించుకొండి అని మంత్రి సూచించారు. 'ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. అదే సోషల్ మీడియాలో సమాధానాలు చెప్పండి. గతంలో సిరిసిల్లకు.. ఇప్పటి సిరిసిల్లకు తేడాను సోషల్ మీడియాలో ప్రచారం చేయండి. సిరిసిల్ల ఒకప్పుడు ఉరిసిల్లగా ఉండే, కాని ఇప్పుడు ఎలా అభివృద్ధి చెందిందో తెలపండి. నేతన్నా ఆత్మహత్య వద్దంటూ సిరిసిల్ల గోడలపై రాతలు ఉండేవి. సిరిసిల్లలో ఇన్ని విద్యాసంస్థలు వస్తాయని కలలో కూడా ఎవరూ అనుకోలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులందరూ సిరిసిల్ల, గజ్వేల్?లోనే అభివృద్ధి అంటుంటే, సిరిసిల్ల నాయకులు మాత్రం సిరిసిల్లలో అభివృద్ధి ఏం లేదని అంటున్నారు. కేసీఆర్ న్యాయకత్వం మానేరును సజీవ ధారగా మార్చింది. దేశంలో ఎక్కడా లేని విధంగా సిరిసిల్లలో వర్కర్ టు ఓనర్ పథకాన్ని తీసుకొస్తున్నాం. సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాదిస్తున్నాం. కాంగ్రెస్, బీజేపీ వాళ్ళకు మాత్రమే అభివృద్ధి కనబడటం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఓటుకు నోటు దొంగ ముఖ్యమంత్రి అవుతుండట, మెడమీద తల ఉన్నోడు ఎవడైనా ఇతడి చేతిలో రాష్ట్రాన్ని పెడతాడా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ దిక్కులేని స్థితిలో రాష్ట్రం ఇచ్చింది, కానీ ఇష్టపూర్వకంగా ఇవ్వలేదు. 55 ఏండ్లలో చేతకాలేదు కాని ఇప్పుడు అదిలేదు, ఇదిలేదు అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. ఏ వారం, ఏ దేవుడు తప్పితే మీకేం తెల్వదు. రూ. 60 డిజీల్ ధరను రూ. 100, రూ. 70 రూపాయాల పెట్రోల్ ధరను 110 రూపాయాలు చేసినందుకు దేవుడా నరేంద్రుడు. ఎలక్షన్ అన్నపుడు ఆగంకాకుండా ఆచితూచి అడుగులు వేయండి. విజన్ ఉన్న నాయకుడు ప్రతిపక్షంలో ఒక్కడైనా ఉన్నాడా? ఇంటింటికి వచ్చి ఇది చేస్తాం, అది చేస్తాం అంటారు.. మాకు ముఖ్యమంత్రి కేసీఆర్, అన్న రామన్న ఉన్నాడని చెప్పండి' అని మంత్రి కేటీఆర్ అన్నారు.

# చుక్కలు చూపిస్తున్న ఉల్లి ధరలు



(మొదటి పేజి తరువాయి) క్రమంగా తగ్గుముఖం పట్టాయి. అయితే ఇప్పుడు ఉల్లి కూడా ఇదే దారిలో వెళుతోంది. సాధారణంగా ఉల్లి లేనిదే జిహ్వ తృప్తి చెందంటారు.. వంటకు ఉపయోగించే ఉల్లి అందరికి అవసరమైన నిత్యావసర వస్తువు%ూ% ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో ఈ ఉల్లి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. గత కొద్ది రోజులుగా నిత్యం ఉల్లి ధరలు పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. రిటైల్ మార్కెట్లో సైజుతో పనిలేకుండా ఉల్లి పాయల ధరలు కిలో రూ.60 నుంచి రూ.86 వరకు విక్రయిస్తున్నారు. ఇక సూపర్ మార్కెట్లు, ఇతర మాల్స్ లో అయితే కిలో నికరంగా రూ.90 వరకు పలుకుతుంది, రైతు బజారులు సైతం ప్రాంతాల వారిగా ఉల్లి ధరలు ఉంటున్నాయి. వీటిలో కిలో ఉల్లి ధర రూ38 నుంచి రూ.46 వరకు పలుకుతోంది. వినియోగదారులకు ఇక్కడ కిలో నుంచి రెండు కిలోల వరకు పరిమితంగా ఇస్తున్నారు. కార్పోరేట్ వాణిజ్యరంగంలో వ్యాపార పరంగా డిమాండ్ ఉన్న చిన్న ఉల్లి ధరలు మధ్యతరగతి కుటుంబాల జీవనానికి తగినట్లుగానే కిలో రూ.100 వరకు పలుకుతున్నాయి. సాధారణ పరిస్థితుల్లో అక్టోబరు, నవంబరు నెలల నుంచి ఉల్లిధరలు పూర్తిగా వినియోగదారునికి అనుకూల రీతిలో ఉంటాయి. అయితే మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వాతావరణ అననుకూల పరిస్థితుల కారణంగా లోడ్ దిగుబడి కాకపోవడంతో ధరలు పెరిగాయని వ్యాపారులు అంటున్నారు.ఆంధ్రాకు ప్రధాన ఉల్లి ఉత్పత్తిదారుగా ఉన్న కర్నూలులో వాతావరణ అననుకూలత, దసరా సెలవుల ప్రభావం ఉందంటున్నారు. ఇక్కడనుంచి ఉల్లి ఎగుమతులు సరిగ్గా అవసర సమయంలో పండుగ సీజన్ లో ఆగడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. మరో వారంలో ఉల్లిధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.



# కాంగ్రెస్ ఓ పాత ఫోన్..


(మొదటి పేజి తరువాయి) బేస్ స్టేషన్లను ఏర్పాటుచేశామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఒకప్పుడు మొబైల్ బ్రాడ్?బ్యాండ్ స్పీడ్ విషయంలో భారతదేశం ప్రపంచంలోనే 118వ స్థానంలో ఉంటే.. నేడు 43వ స్థానానికి చేరుకుందని ఆయన వెల్లడించారు. టెక్నాలజీ భవిష్యత్? భారతదేశంలోనే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. త్వరలోనే 6జీ సేవలను అందించడంలోనూ భారత్ ముందుంటుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ సాంకేతికతను మరింత ముందుకు తీసుకుపోవడానికి కావల్సిన వనరులను, పెట్టుబడులను సమకూర్చడానికే తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని మోదీ ఈ సందర్భంగా పేరుకొన్నారు. ప్రపంచమంతా ప్రస్తుతం భారత్?లో తయారైన ఫోన్లను ఉపయోగిస్తోందని మోదీ తెలిపారు. 2014లో ప్రారంభమైన ఈ కృషి ఫలితంగా.. ఈ 9 ఏళ్లలో భారతదేశం టెక్నాలజీ దిగుమతిదారు స్థానం నుంచి ఎగుమతిదారు స్థానానికి చేరుకుందని ప్రధాని మోదీ తెలిపారు. శాంసంగ్ కంపెనీకి చెందిన? ఫోల్డ్? 5 మొబైల్స్?, యాపిల్ కంపెనీకి సంబంధించిన ఐఫోన్? 15 భారతదేశంలోనే తయారవుతున్నాయి. ఇటీవలే గూగుల్ కూడా భారత్?లోనే తమ పిక్సెల్? ఫోన్లను తయారుచేస్తామని ప్రకటించింది. ఇవాళ ప్రపంచమంతా ఇండియాలో తయారైన ఫోన్లను ఉపయోగిస్తోంది. ఇది మనకెంతో గర్వకారణమని తెలిపారు. ప్రధాని మోదీ 7వ మొబైల్ కాంగ్రెస్?లో.. గత యూపీఏ ప్రభుత్వంపైన ఘాటు విమర్శలు చేశారు. '2014 అనేది కేవలం ఒక తేదీకాదు, అది ఒక మార్పునకు నాంది పలికింది' అని వ్యాఖ్యానించారు. 'పాతబడిన ఫోన్లను ఇప్పుడు ఎవరూ ఉపయోగించడం లేదు. ఒక వేళ ఎవరైనా ఉపయోగించినా, అవి సరిగ్గా పనిచేయవు. ప్రస్తుతం కాంగ్రెస్? నేతృత్వంలోని యూపీఏ పరిస్థితి కూడా ఇలానే ఉంది' అని మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# ఎనిమిది మంది భారత నేవీ మాజీ అధికారులకు మరణశిక్ష




(మొదటి పేజి తరువాయి) విడుదల చేసింది. కెప్టెన్ నవతేజ్ సింగ్ గిల్, కెప్టెన్ బీరేంద్ర కుమార్ వర్మ, కెప్టెన్ సౌరభ్, కమాండర్ అమిత్ నాగ్‌పాల్, కమాండర్ తివారీ, కమాండర్ సుగుణాకర్ పాకాల, కమాండర్ సంజీవ్ గుప్తా, సెయిలర్ రాగేశ్‌లను ఖతార్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ 2022 ఆగస్టు 30న అరెస్టు చేసింది. ఇజ్రాయెల్ తరఫున వీరంతా ఓ సబ్‌మెరైన్ ప్రోగ్రాం కోసం గూఢచర్యానికి పాల్పడ్డారన్న ఆరోపణలు వీరిపై నమోదయ్యాయి. ఈ కేసులో తమ వద్ద ఎలక్ట్రానిక్ సాక్ష్యాధా రాలు ఉన్నాయని ఖతార్ అధికార యంత్రాంగం చెబుతోంది. తమ వాళ్లను ఖతార్ ప్రభుత్వం నిర్బంధించటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబ సభ్యుల్లో ఒకరు ప్రధాని మోడీకి గత ఏడాది లేఖ కూడా రాశారు. ఈ కేసులో తమ సోదరుడిని విడిపించేందుకు భారత ప్రభుత్వం సాయం చేయాలంటూ ఓ యువతి ప్రధానిని వేడుకున్నారు. ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్‌షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లను ట్యాగ్ చేస్తూ, 'దేశ గౌరవాన్ని పెంచిన నేవీ మాజీ అధికారుల్ని తిరిగి భారత్‌కు రప్పించాలి. ప్రధాని మోదీని చేతులు జోడించి వేడుకుంటున్నా' అంటూ ట్వీట్ చేశారు.

# పిలిచి మంత్రిని చేస్తే జిల్లాకు చేసిందేమిటి




(మొదటి పేజి తరువాయి) అడుగుతున్నాను. మంత్రిని చేసి, ఎమ్మెల్సీని చేసి, ఎమ్మెల్యేను చేసి ఐదేండ్లు జిల్లా మీద ఏకఛత్రాధిపత్యం ఇస్తే నీవు చేసింది సున్నా గుండు సున్నా. ఖమ్మం జిల్లాలో ఒక్క సీటు రాకుండా చేశారు. ఎవరు ద్రోహం చేశారు. ఎవరికి ఎవరు నష్టం చేశారు. బీఆర్ఎస్‌కు తుమ్మల అన్యాయం చేసిండా..? బీఆర్ఎస్ తుమ్మలకు అన్యాయం చేసిందా..? న్యాయం చెప్పాలింది మీరే అంటూ ప్రశ్నించారు. ఈ చరిత్ర అంతా మీ కండ్ల ముందు జరిగిన చరిత్ర. ఇవన్నీ మరిచిపోలేం. ఇవాళ నోరు ఉందని అడ్డగోలుగా మాట్లాడితే రాజకీయం కాదు. ప్రజాస్వామ్యం కాదు. అది అరాచకం. అరాచకాల్ని తిప్పికొట్టాలన్నారు. అరాచక రాజకీయవేత్తలకు బుద్ధి చెప్పాలని కేసీఆర్ పాలేరు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే పాలేరు నియోజకవర్గానికి మోక్షం లభించిందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఖమ్మంలో రెండు సార్లు ఒక్కొక్క సీటే వచ్చింది. అయినా బీఆర్ఎస వచ్చింది. ఇప్పుడు కూడా బీఆర్ఎస్ వస్తది. ఎవడో ఎల్లయ్య, మల్లయ్య గెలిస్తే అయ్యేది ఏం లేదు. అదే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలిస్తే జిల్లా అభివృద్ధికి, సీతారామ ప్రాజెక్టు కోసం పాటుపడుతారు అని కేసీఆర్ తెలిపారు. నిన్నమొన్నటి దాకా కేసీఆర్ వల్ల మోక్షం వచ్చిందని మాట్లాడిన నాలుకలు.. నరం లేని నాలుక కాబట్టి వారే ఉల్టా మాట్లాడుతున్నారు. నరం లేని నాలుక మారొచ్చు కానీ సత్యం మారదు. నిజం నిజం లాగే ఉంటుంది. నిజం నిప్పులాంటిది కదా..? ఎవరి వల్ల పాలేరుకు మోక్షం వచ్చిందో మీకు అందరికీ తెలుసు అని కేసీఆర్ పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ఏర్పాటు కోసం 24 ఏండ్ల క్రితం ఈ జెండా ఎత్తి, ఉద్యమాన్ని పిడికెడు మందితో ప్రారంభించు కున్నాం అని కేసీఆర్ తెలిపారు. ఉద్యమ ప్రారంభంలో చాలా అవమానాలు, అవహేళన చేశారు. తెలంగాణ ఎట్ల వస్తది.. సాధ్యం కాదు.. కేసీఆర్ బక్క పలచనోడు ఎవడో పిసికి చంపేస్తడు అని మాట్లాడారు. కానీ 14. 15 ఏండ్లు పోరాటం తర్వాత యావత్ తెలంగాణ ఒక ఉప్పెన అయి కదిలేతే దేశ రాజకీయ పరిస్థితి తలవంచి తెలంగాణ ఇచ్చింది అని కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తే ఆ రోజు నేనే కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్రయాత్రనా.. అని ఆమరణ దీక్ష చేపట్టాను అని కేసీఆర్ తెలిపారు. ఆమరణ దీక్షకు పూనుకుంటే తనను అరెస్టు చేసి ఇదే ఖమ్మం జైల్లో పెట్టారు. అనేక మోసాలు చేశారు. మాటలతో నమ్మించారు. అన్నింటిని అధిగమించి అలుపెరగని పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్నాం అని సీఎం స్పష్టం చేశారు. భక్తరామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభం చేసిన రోజు మన మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి.. ప్రత్యేకించి ఆయన వచ్చారు. పాలేరుకు మీరు ఎందుకు వస్తున్నారంటే నాది కూడా పాలేరు నియోజకవర్గమే.. 45 ఏండ్లలో 40 ఏండ్లు కరువుకాటకాలకు గురైంది. ఇవాళ మీరు నీళ్లు అందిస్తున్నారు. సంతోషమైందని వచ్చానని మహేందర్ రెడ్డి తెలిపారని కేసీఆర్ గుర్తు చేశారు.మీ అందర్నీ కోరేది ఒక్కటే మాట. బీఆర్ఎస్ రాక ముందు ఈ రాష్ట్రంలో చాలా పార్టీలు రాజ్యం చేశాయి అని కేసీఆర్ తెలిపారు. కొన్ని మంచినీళ్లు ఇవ్వాలన్న ఆలోచన చేయలేదు. పాలేరుకు మోక్షం లభించందంటే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే. భక్తరామదాసు పూర్తి చేసి నీళ్లు ఇచ్చాం. ఈ విషయం మీ అందరికీ తెలుసు. వాగుల మీద చెక్ డ్యాంలు కట్టుకున్నాం. ఎండిపోయిన పాలేరు చెరువులు నిండుగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఉపేందర్ రెడ్డి ఉపన్యాసం విన్నాను అని కేసీఆర్ తెలిపారు. అది ఉపన్యాసం లాగా లేదు. ఇంటి మనషులతో మాట్లాడినట్లు ఉంది. నా సెల్ ఫోన్ నంబర్ మీ దగ్గర ఉందా? అని అడిగారు. ఇది నాయకత్వ లక్షణం. ప్రజల్లో కలిసిపోయి మాట్లాడే నాయకులు చాలా తక్కువగా ఉంటారు. ఉపేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా మీకు ఉండటం అదృష్టం అని కేసీఆర్ అన్నారు. గిరిజనులపై నోరు పారేసుకున్న టీ పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డిపై ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. గిరిజనులకు వెయ్యి నోటు చేతిలో పెట్టి గుడుంబా పోస్తే ఓట్లు వేస్తారా..? ఇదేనా గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే మర్యాద అని కేసీఆర్ ప్రశ్నించారు. పాలేరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. బెల్లయ్య నాయక్‌కు ఎమ్మెల్యే టికెట్ రావాలని లంబాడీ హక్కుల పోరాట సమితి వాళ్లు పోరాటం చేస్తుంటే.. వాళ్లది ఏంది.. వెయ్యి నోటు చేతిలో పెట్టి ఇంత గుడుంబా పోస్తే వాళ్లే ఓటు వేస్తారు అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఇదేనా గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే మర్యాద. గిరిజనులకు గుడుంబా పోసి ఓట్లు తీసుకుంటారా..? ఇంత బాహాటంగా మాట్లాడుతారా..? ఇంత అహకారంతోని మాట్లాడే పార్టీ రేపు ఎవరికి న్యాయం చేస్తది. కాబట్టి ఆలోచించాలని కోరుతున్నానని గిరిజనులకు కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. వందకు వంద శాతం రైతుబంధు కొనసాగిస్తాం అని కేసీఆర్ స్పష్టం చేశారు. మేనిఫెస్టోలో ప్రకటించిన రీతిలో రైతుబంధు వచ్చే ఏడాది నుంచి రూ. 12 వేలు ఇస్తాం. క్రమంగా రూ. 16 వేలకు పెంచుతాం. ధాన్యం కొనుగోలు కొనసాగిస్తాం. రైతుకు ఇబ్బంది లేకుండా చేస్తాం. రైతుబీమా తరహాలోనే 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అనే పథకాలను తీసుకువస్తున్నాం. ప్రజల మీద భారం పడకూడదని గ్యాస్ సిలిండర్‌ను 400కే అందించాలని నిర్ణయించాం. ఇవన్నీ జరగాలంటే బీఆర్ఎస్ కచ్చితంగా గెలవాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం కచ్చితంగా వస్తదన్న ధీమా వ్యక్తం చేశారు..

# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం నేడు మూసివేత



(మొదటి పేజి తరువాయి) గంటల నుంచి 29వ తేదీ ఉదయం 5 గంటల వరకు దేవాలయాన్ని మూసివేస్తున్నట్లు యాదాద్రి ఆలయ ఈవో తెలిపారు. చంద్రగ్రహణానికి ముందు రోజైన శుక్రవారం రాత్రి 7 గంటలకు శరత్ పౌర్ణమి వేడుకలను నిర్వహిస్తామని చెప్పారు. ఈ వేడుకలు బ్రహ్మోత్సవ కల్యాణ మండపంలో జరుగనున్నాయని వెల్లడించారు. చంద్రగ్రహణం సందర్భంగా శనివారం సాయంత్రం 4 గంటలకు ఆలయాన్ని మూసివేయనున్నారు. సంప్రోక్షణ అనంతరం ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు తెరవనున్నారు. ప్రధాన ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలు అయిన శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం, పాతగుట్ట నరసింహస్వామి ఆలయం కూడా మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. శనివారం అర్ధరాత్రి 1.06గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుంది. 2.22 గంటలకు గ్రహణం ముగియనుంది. పాక్షిక చంద్రగ్రహణం కారణంగా శనివారం తిరుమలలోని శ్రీవారి ఆలయంతోపాటు టీటీడీ అనుబంధ ఆలయాలను మూసివేస్తారు. తిరిగి మరుసటిరోజైన ఆదివారం ఉదయం ఆలయాల తలుపులు తెరుస్తారు. ఆదివారం అర్ధరాత్రి దాటాక 1.05 నుంచి 2.22 గంటల వరకు ఈ పాక్షిక చంద్రగ్రహణం ఉంటుంది. గ్రహణ సమయానికి 6 గంటలు ముందుగా శ్రీవారి ఆలయ తలుపులు మూసివేయడం ఆనవాయితీ. తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో శనివారం సాయంత్రం 5 గంటలకు తలుపులు మూసివేస్తారు. తిరిగి ఆదివారం తెల్లవారుజామున 4.30 గంటలకు తలుపులు తెరుస్తారు. శుద్ధి అనంతరం ఉదయం 7 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి, శ్రీ కోదండ రామస్వామి, శ్రీనివాస మంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో శనివారం రాత్రి 7 గంటలకు తలుపులు మూసివేసి, తెల్లవారుజామున 4.30 గంటలకు తెరిచి, శుద్ధి అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. గ్రహణం కారణంగా శ్రీ కోదండ రామస్వామివారి ఆలయంలో పౌర్ణమి అష్టోత్తర శతకలశాభిషేకం, శ్రీనివాస మంగాపురంలో పౌర్ణమి గరుడ సేవ రద్దయ్యాయి. తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం అన్నాభిషేకం జరుగుతుంది. గ్రహణం కారణంగా సాయంత్రం 6.45 గంటలకు ఆలయ తలుపులు మూసివేసి, మరునాడు ఉదయం 4 గంటలకు తలుపులు తెరిచి శుద్ధి అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు.

# అధికారం శాశ్వతంకాదు..



(మొదటి పేజి తరువాయి) హైదరాబాద్, అక్టోబరు 27(సమ సమాజం): కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒకటేనని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇరు పార్టీలు లోపాయికారి ఒప్పందంతో ముందుకు సాగుతున్నాయని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారం శాశ్వతం కాదని.. ప్రతిపక్షంలో కూర్చోవడానికి బీజేపీ సిద్ధమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370ని తొలగించిన చరిత్ర నరేంద్ర మోదీ ప్రభుత్వానిదేనని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తెచ్చింది మోదీ సర్కార్ అని గుర్తు చేశారు. పాక్ ఐఎస్ఐ ద్వారా రూ.లక్షల కోట్లు భారత్‌లో చలామణి అయ్యేదని.. కానీ అక్రమ చలామణి కట్టడికి పెద్ద నోట్లు రద్దు చేసిన చరిత్ర బీజేపీదేనని పేర్కొన్నారు. హైదరాబాద్ నాంపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. భవిష్యత్‌లో పార్టీలోకి భారీగా చేరికలుంటాయని కిషన్‌రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలంతా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని అన్నారు. పోరాటాలు, ఉద్యమాలు చేసిన తర్వాత కూడా.. తెలంగాణ మాఫియా చేతుల్లో బందీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ అవినీతి పాలనకు వ్యతిరేకంగా ప్రజలు స్పందిస్తున్నారని తెలిపారు. బీజేపీపై కొంత మంది కారు కూతలు కూస్తున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేద్దామని కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఉద్యమకారుల ఆకాంక్షల మేరకు పని చేద్దామని.. కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి.. బీఆర్ఎస్ బీ టీమ్‌గా ఉందని ఆరోపించారు. హస్తం పార్టీ, భారత్ రాష్ట్ర సమితి రెండు పార్టీలకు.. ఏ టీమ్ ఎంఐఎం పార్టీ అని విమర్శించారు.

# కెసిఆర్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే నాటకం

(మొదటి పేజి తరువాయి) ఇబ్రహింపట్నం బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి బూత్‌కమిటీ నాయకుల సమావేశానికి మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో గెలువలేని అభ్యర్థులు కూడా నేనే సీఎం అంటున్నారని ఎద్దేవాచేశారు. ఆ పార్టీ నాయకులకు పదవుల మీద యాస తప్ప పనిమీద లేదని విమర్శించారు. చావునోట్లో తలపెట్టి కేసీఆర్ తెలంగాణ సాధించారని మంత్రి చెప్పారు. ఎవరెన్ని గిమ్మిక్కులు చేసినా కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారని నమ్మకం వ్యక్తంచేశారు. కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా కిషన్ రెడ్డి పారిపోయారని గుర్తుచేశారు. ఇలాంటి నాయకులా కేసీఆర్‌కు పోటీ అని విమర్శించారు. కేసీఆర్‌కు పనితనం తప్పా.. పగతనం లేదని స్పష్టం చేశారు. రైతుబంధును సృష్టించిందే సీఎం కేసీఆర్ అని చెప్పారు. రైతుల దగ్గర పన్నులు వసూలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. రైతుకే పెట్టుబడి ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ అన్నారు. రైతుబంధు ఇచ్చి వ్యవసాయాన్ని పండుగలా చేశామని తెలిపారు. పంటపెట్టుబడి సాయం కింద రూ.72 వేల కోట్లు ఇచ్చామన్నారు. కర్ణాటకలో రైతులకు 3 గంటలు కూడా కరెంటు రావడం లేదని చెప్పారు. మహిళల కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. అందువల్ల మహిళలంతా ముఖ్యమంత్రి వైపే ఉన్నారని స్పష్టం చేశారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీళ్లు ఇస్తూ తాగునీటి కష్టాలు తీర్చారన్నారు. తెలంగాణ ఆచరిస్తది.. దేశం అనుసరిస్తదని మంత్రి అన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, సౌభాగ్యలక్ష్మి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కోటి కుటుంబాలకు కేసీఆర్ బీమా అందిస్తామన్నారు. కేసీఆర్ బీమాతో రాష్ట్రంలో ప్రతి ఇంటికి ధీమా అన్నారు. తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. తెల్లరేషన్ కార్డుదారులతకూ రూ.5 లక్షల బీమా కల్పిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 40 లక్షల కుటుంబాలకు రైతు బీమా వస్తున్నదని చెప్పారు. పార్టీ బూత్ కమిటీ సభ్యులు




క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లాలన్నారు. మంచికంటే చెడుకు వ్యాప్తి ఎక్కువని చెప్పారు. సోషల్ మీడియాలో గ్లోబల్ ప్రచారం జరుగుతున్నదని విమర్శించారు. తప్పుడు ప్రచారాన్ని సోషల్ మీడియాలోనే తిప్పికొట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పథకాలను కాపీ కొడుతున్నదని విమర్శించారు. వచ్చే ఐదేండ్లలో ఇబ్రహీంపట్నంకు సాగునీళ్లు తెస్తామని హామీ ఇచ్చారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in